**Community Outreach Programmes 2021-22**

1. Awareness Programme on " Role of Women in Indian Freedom Struggle "on 19th November 2021.



RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

**జాతీయ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చిన నాయకుడు గాంధీజీ**

▸▸ జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి...

**ములగాడ.న్యూస్99. నవంబర్ 18 :** జాతీయ ఉద్యమం లోకి అన్ని వర్గాలను ఆహ్వానించి, వారి భాగస్వామ్యంతో దానిని ప్రజా ఉద్యమంగా మార్చిన ఘనత గాంధీజీకి దక్కుతుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి అన్నారు. పదవులను ఆశించకుండా, చెప్పింది చేస్తూ, అత్యధిక ప్రజల మద్దత్తును పొందిన ఏకైక నాయకుడు గాంధీజీ అని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మల్కాపురం శాఖా గ్రంథాలయం లో గురువారం స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తి గురించి చర్చా కార్యక్రమం, కవితాగానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... యువతరానికి జాతీయ నాయకుల గురించి వారి త్యాగాల గురించి వివరించవలసిన అవసరం ఎంతైనా ఉందనిన్నారు. సదస్సులో గౌరవ అతిధిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది జి.కె.వి.రాజు మాట్లాడుతూ...గాంధీజీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం ప్రపంచం లోని మొదటి అతి పెద్ద ప్రజా ఉద్యమమని. ఇది చరిత్రలో అపూర్వ ఘట్టమని అన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న బి. సత్యానందం మాట్లాడుతూ...ప్రస్తుత నాయకులు స్వాతంత్ర్య సమర యోధులు చెప్పిన సిద్ధాంతాలను అనుసరించాలని. అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలని. ప్రజలకు జవాబు దారులుగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విధానంపై,స్వదేశీ విధానాలపై, ప్రయివేటీకరణపై, ఉద్యోగాల కల్పన పై చర్చలు, కవితా గానం జరిగాయి. సమావేశానికి గ్రంథాలయాధికారి వి. మోహన్ అధ్యక్షత వహించగా, సమావేశంలో ప్రముఖ పాత్రికేయులు కొయిలాడ బాబు. స్థానిక యువకులు నూకరాజు. నాయుడు. విద్యార్థినిలు పాల్గొన్నారు. అనంతరం చర్చలు ఆసక్తికరంగా సాగాయి.





2. On the eve of constitution day, Service activities campaign was conducted at Manasu Orphanage at Simhachalam on 21st November 2021. NSS volunteers and students of St. Ann's college for women has participated in this activity.





# చదువుతోనే జీవితానికి వెలుగు

మల్కాపురం: చదువు మనిషి జీవితానికి వెలుగు నివ్వడంతో పాటు పేదరికాన్ని జయిస్తుందని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు.స్థానిక అనాథ ఆశ్రమంలో ఉన్న చిన్నారులకు అవసరమైన పుస్తకాలు,స్టీల్ కంచాలు తదితర సామగ్రిని సోమవారం ఆమె పంపిణీ చేశారు. ఆశ్రమంలో ఉన్న ఆడ పిల్లలంతా అక్కాచెల్లెలు మాదిరిగా మెలగాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని సాధించే వరకు శ్రమించాలని సూచించారు. రాజ్యాంగ ప్రచార వేదిక, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా పిల్లలకు స్టీల్ కంచాలు, దుస్తులు, పెన్సిల్ సెట్,మాస్కులు తదితర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో మరియప్పన్ ,శివకుమార్,వై.అనసూయాదేవి,వై.హైమావతీశ్వరి,కాశీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు సామగ్రి ఇస్తున్న భాగ్యలక్ష్మి

సాక్షి Tue, 23 November 2021
https://epaper.sakshi.com/c/64505128

3. constitution day celebrations at st Ann's College on 26th November 2021.

ఈనాడు
epaper.eenadu.net

# రాజ్యాంగం.. పౌరులకు శిరోధార్యం



సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్‌లో చిన్నారుల వేషధారణలు



న్యాయ వర్సిటీలో మాజీ వీసీని సత్కరిస్తున్న వీసీ





సెయింట్‌ఆన్స్ కాలేజీలో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి, హాజరైన విద్యార్థినులు

Date : 27/11/2021 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

4. Dr. Durgabai Deshmukh Centre for women studies , AU conducted a Training to the volunteers of Anti- Human Trafficking Club of St. Ann's College affiliated to Andhra University at AU on 27th November 2021.










ఈనాడు
epaper.eenadu.net

**మానవ అక్రమ రవాణా అరికట్టాలి**

సింధియా, న్యూస్‌టుడే : మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం సెయింట్ ఆన్స్ కాలేజీ వద్ద నిర్వహించిన అవగాహన పాదయాత్రను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. మానవ అక్రమ రవాణా వల్ల మహిళలు, చిన్నారులు లైంగిక దాడికి, పురుషులు అవయవాల దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఏయూలో జరిగిన ర్యాలీకి బయలుదేరి వెళ్లారు. వాలంటీర్ల స్ఫూర్తిని ఏయూ ఆచార్యులు డాక్టర్ పి.ఉష, వి.కృష్ణమోహన్ తదితరులు అభినందించారు.

పాదయాత్రలో పాల్గొన్న సెయింట్‌ఆన్స్ వాలంటీర్లు

స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులకు శిక్షణ

Date : 29/11/2021 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM CITY ) PageNo : 03

5. NSS Units of St. Ann's College observed International Day of Persons with Disabilities on 3rd December 2021 at Ann's College premises.



ఈనాడు
epaper.eenadu.net

స మా చా రం

**దివ్యాంగుల సంక్షేమానికి సహకారం**

అక్కయ్యపురం(సింధియా), న్యూస్‌టుడే : దివ్యాంగుల సంక్షేమానికి సమాజంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం సెయింట్‌ఆన్స్ కళాశాలలో నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవంలో ఆమె మాట్లాడారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో వై.అనసూయదేవి, ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ, సిస్టర్ గెసిల్డా తదితరులు పాల్గొన్నారు.

Date : 04/12/2021
EditionName : ANDHRA
PRADESH( VISAKHAPATNAM

**6.** NSS Units of st Ann's College Conducted a meeting on "International Human Rights Day" on 10th December 2021 at st. Ann's College premises.

## మానవ హక్కులతో స్వేచ్ఛ, సమానత్వం

మల్కాపురం: స్వేచ్ఛ,సమానత్వాలు మానవ హక్కులతోనే సాధ్యమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు.మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల వద్ద శుక్రవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన సామాజిక అవకాశాలే హక్కులని, అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని చెప్పారు.దోపిడీ నివారణకు,దురాచారాల నిర్మూలనకు ,సమాజ సర్వతోముఖాభివృద్ధికి హక్కులు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మానవ హక్కుల ప్రకటన ఆవశ్యకతపై విద్యార్థులకు వక్తృత్వ పోటీ,హక్కులు–రకాలు–సవాళ్లు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు.వీటిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు.కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు అందిస్తున్న భాగ్యలక్ష్మి

సాక్షి Sat, 11 December 2021
https://epaper.sakshi.com/c/64883861

**7.** On the eve of Swami Vivekananda Birthday, NSS Units of St. Ann's College organised a meeting of National Youth Day at St. Ann's College for women on 12th January 2022.



## యువతకు వివేకానందుడే స్ఫూర్తి

**భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలిపిన స్వామి వివేకానందుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితో సమాజ ఉన్నతికి పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు.**

• ఘనంగా యువజన దినోత్సవం

మల్కాపురం: స్వామి వివేకానందుని బోధనలు యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం జిల్లా అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు.ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో బుధవారం స్వామి వివేకానంద 159వ జయంతి ఘనంగా నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి వై.అనసూయాదేవి పాల్గొన్నారు.

• 59వ వార్డు శాంతిగిరికాలనీ వద్ద వివేకానందుని విగ్రహానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిమేర శ్రీనివాసరావు, వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

• మల్కాపురం ప్రాంతానికి చెందిన కాకి సంతోష్ పలువురు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

• 58వ వార్డు టీడీపీ నాయకుడు పోతబత్తుల శ్రీను పలు ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు.

**గోపాలపట్నంలో..**

గోపాలపట్నం: ఇక్కడి బంక్ సెంటర్‌లో అల్లూరి సీతారామరాజు ఆటో సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి ఆటో స్టాండ్ అధ్యక్షుడు సిరియాల శ్రీనివాసరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



శాంతిగిరికాలనీలో వివేకానందుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సెయింట్ ఆన్స్ కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులతో అధ్యాపకులు



బంక్ సెంటర్‌లో వివేకానందుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అటోస్టాండ్ నాయకులు



గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో..

• శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎన్‌వీ నరసింహం, గరిమ సాంస్కృతిక వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కేవీఎస్ నరసింహం వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సంతోష్‌కుమార్, ఎన్ గౌరి, శంకర్ పాల్గొన్నారు.

సాక్షి Thu, 13 January 2022
https://epaper.sakshi.com/c/65571806

8. NSS Units of St. Ann's Degree college conducted a Seminar on "Impact of Covid" on 6th February 2022.






## కోవిడ్‌తో ఆర్థిక వ్యవస్థ మందగమనం

మల్కాపురం: కోవిడ్-19 వల్ల ప్రజలు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం కోవిడ్-19 ప్రభావం అనే అంశంపై సదస్సు జరిగింది. కోవిడ్ వల్ల సామాజిక దురాచారాలైన అంటరానితనం, మూఢ నమ్మకాలు పెరిగాయని, ఆర్థిక వ్యవస్థ మందగించిందన్నారు.విద్యా వ్యవస్థ గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

సాక్షి Mon, 07 February 2022
https://epaper.sakshi.com/c/66086985

9. St. Ann's Degree college NSS volunteers Conducted Awareness campaign on covid-19 at local areas on 12th and 13th February 2022.



## సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో...
## "కోవిడ్ టీకా పై సర్వే"

విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం కోవిడ్ టీకా పై కళాశాల వాలంటీర్లు శనివారం సర్వే నిర్వహించారు. పదమూడు సంవత్సరాలలోపు పిల్లలకు టీకా వెయ్యలేదనీ, 30% శాతం ప్రజలు రెండవ డోసు వేయించుకోలేదనీ సర్వే లో వెల్లడైంది. వాలంటీర్లు టీకాపై ప్రజల్లో వున్న అపోహలను తొలగించారు. వారు టీకా వేయించుకొనేలా ప్రజలను సిద్ధం చేసారు. టీకా వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని. కోవిడ్ వ్యాప్తి తగ్గుతుందని వాలంటీర్లు ప్రచారం చేసారు. వీరిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి,సర్వే టీం ఇన్చార్జి మరియు సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయ దేవి అభినందించారు.

NEWS 99 DAILY

**10.** NSS ETI, Andhra University for Visakhapatnam conducted a Training of Trainers on RCCE conducted for Visakhapatnam programme officers at Academic Staff College, AU on 18th February 2022.

## సామాజిక సమస్యలను విద్యాలయాలు పరిష్కరించాలి



ఏయూ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రజలను చైతన్యవంతం చేయ్యడానికి విద్యాలయాలు కృషి చేయ్యాలని ఆంధ్రవిశ్వవిద్యాలయాలు కృషి చేయ్యాలని ఆంధ్రా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. స్థానిక ఆంధ్ర విశ్వవిద్యాలయ హెచ్ఆర్ డి ఎకడమిక్ స్టాఫ్ కాలేజీలో ఏయూ జాతీయసేవా పథక ఎంప్యానల్డ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ జిల్లాలోని జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులకు శుక్రవారం నిర్వహించిన ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టిఓటి) కార్యక్రమాలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ అనేక సామాజిక కార్యక్రమాలలో ప్రోగ్రాం అధికారులు ప్రజలను భాగాస్వామ్యం చెయ్యాలని అన్నారు. గ్రామాలు అనేక సమస్యలతో సతమవుతున్నా కారణంగా ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని దీనివల్ల మురికివాడలు పెరుగుతున్నాయని అంటువ్యాధులు పేదరికానికి, అపరిశుభ్రతను నిలయాలుగా మారాయని అన్నారు. వీటిన్నిటిపై ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లు అవగాహన పెంచుకోని కోవిడ వంటి వ్యాధులపై పోరాడాలని అన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షణా కార్యక్రమానికి జాతీయ సేవా పథక ఇ.టి.ఐ. ట్రైనింగ్ కోఆర్డినేటర్ డా.పి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శిక్షణా కార్యక్రమంలో నేర్చుకోన్న అంశాలను ప్రోగ్రాం అధికారులు వలంటీర్లకు చెప్పాలని సమాజంలో అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎకడమిక్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ ఆచార్య ఎస్ఎడి పాల్ జాతీయ సేవా పథక కోఆర్డినేటర్ డా.ఎస్.హరనాథ్, విశ్రాంత సోషల్ వర్క్ ఆచార్యులు విశ్రాంత ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య పిఎస్ దీక్షిత్, యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్‌మెంట్ కన్సల్టెంట్ మేరి జోన్స్ జిల్లా కోఆర్డినేటర్ ఎం ప్రసాద్ జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపియస్ భాగ్యలక్ష్మి, జిల్లా నలుమూలలనుంచి వచ్చిన 50మంది ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కోవిడ్ పై ఎం ప్రసాద్ బాల్యవివాహాలపై ఆచార్య దీక్షిత్, పౌష్టికాహారంపై సోనీ వాష్, రోటీన్ ఇమ్యూనైజేషన్ పై మేరీ జోన్స్ కార్యచరణ ప్రణాళిక పై డా.పి.రామచంద్రరావు, నివేదిత, ఉజ్వల స్వరూప్, కేశవరావు, వంటి, విజయలక్ష్మి, సఫియా బేగం కార్యక్రమం విజయవంతం కావడానికి సహకారాన్ని అందించారు.

వార్త Sat, 19 February 2022
https://epaper.vaartha.com/c/66329796

**11.** Mrs. Madhuri, Vice president of zone 5 of JCI India and Indraja gave Training on self-defence and personality development to NSS volunteers of St. Ann's college on 2nd march 2022.

## వ్యక్తిత్వ వికాసానికి జాతీయ సేవా పథకం దోహదం



విశాలాంధ్ర – మల్కాపురం: వ్యక్తిత్వ వికాసానికి జాతీయ సేవా పథకం ఎంతగానో దోహదపడుతుందని జాతీయ సేవా పథకం ప్రాంతీయ కేంద్ర హైదరాబాద్ యువజన అధికారి సైదా నాయక్ పేర్కొన్నారు బుధవారం స్థానిక మల్కాపురం సెంట్ అన్స్ అన్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ యువత సామాజిక మార్పు తమ వంతు కృషి చేయాలని అన్నారు. జాతీయస్థాయిలో జరిగే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని భారతదేశ సంస్కృతి పట్ల అవగాహన అందించు కోవాలని తద్వారా జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన అవుతారన్నారు ఈ కార్యక్రమంలో జెసి ఐ జూన్ 4 ఉపాధ్యక్షురాలు మాధవి ప్రోగ్రామింగ్ మనేజర్ ఇంద్రజ, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, ప్రోగ్రామింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

**12.** The NSS volunteers went door to door and campaigned on Food, nutrition and immunization on 3rd march 2022. They nearly covered 400 houses.




# పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి మెరుగు:
## ప్రముఖ న్యూట్రిషనిస్ట్ కుమారి ఎన్ నదియా

పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యం మెరుగు పడుతుందని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి ప్రముఖ న్యూట్రిషనిస్ట్ కుమారి ఎన్ నదియా అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యం లో ప్రకాష్ నగర్ మరియు వెంకన్నపాలెంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాలలో గురువారం " పౌష్టికాహారం- వ్యాధి నిరోధక శక్తి" అనే అంశం పై ఆమె ప్రసంగిస్తూ - విటమిన్లు, మినరల్స్, ప్రొటీన్స్, కార్బోహైడ్రేట్స్, పీచు పదార్థాలు, నీరు ప్రతి రోజు ఆహారం లో ఉండేలా చూసుకోవాలని అన్నారు. తాజా ఆకు కూరలు, కాయగూరలు అంతా తినాలని ఆమె అన్నారు. ఐరన్ ఎక్కువగా ఉన్న బెల్లం, ములక్కాడలు, డ్రైఫ్రూట్స్ తప్పని సరిగా తీసుకోవాలని, పరిశుభ్ర మైన నీరు 3 నుండి 4 లీటర్లు రోజు తాగాలని అన్నారు. అనంతరం సంతులిత ఆహారం పై, స్త్రీలలోని రక్తహీనత పోవడం పై ఛార్టుల సహాయంతోఅవగాహన కల్పించారు. కోవిడ్ - 19 పై కోవిడ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయా దేవి ప్రసంగించారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ఇమ్యు నైజేషన్ పై చర్చ జరిగింది. 5 సం రాలు వచ్చేవరకు 7 రకాల వాక్సిన్స్ పిల్లలకు వేయించాలని వక్తలు తెలిపారు. కోవిడ్ పై పోషకాహారంపై, వాక్సినేషన్ పై వాలంటీర్లు ఇంటింట ప్రచారం చేశారు. దాదాపు 300 కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసి 1200 మందికి పైగా అవగాహన కల్పించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. నృత్యాలు, పాటలతో ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు అనసూయ దేవి, అంజలీ దేవి, సంధ్య, నదియ, డాన్సటీచర్ మీన, వాలంటీర్లు పాల్గొన్నారు, ఈ శిబిరాలు శుక్రవారం ముగియనున్నవి.

**13.**NSS volunteers, Non NSS students and in the community organised awareness on covid-19 at 5th march 2022.

విజయభాను | 3

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి
# కోవిడ్ పై అవగాహన తప్పని సరి




కోములగాడ : ( విజయభాను న్యూస్ ): కోవిడ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,వ్యాధి నిరోధక శక్తిని పెంచు కోవాలని జాతీయ సేవా పథకంసీనియర్ ప్రోగ్రాం అధికారిణి వై అనసూయ దేవి అన్నారు .రిస్క్ కమ్యునికేషన్, కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ కార్యక్రమంలో భాగంగా, జాతీయ సేవథకం.ఇ.టి.ఐ ఆధ్వర్యం లో నాలుగు కార్యక్రమాలను ఆమె నిర్వ చించి, మాట్లాడుతూ - కోవ్పై విస్తృత ప్రచారం అవసరం అన్నారు .ఈ ప్రచారంలో భాగంగా, కోవిడ్ పై ,పౌషకాహారం పై , ఇమ్యునైజేషన్ వివరాలు అనసూయ తెలియ జేసారు. ఈ కార్యక్రమాన్ని సెయింట్ ఆన్స్ కళాశాల అధ్యాపకులకు , జాతీయసేవా పథక వలంటీర్లకు , సాధారణ విద్యా ర్థినులకు పారిశ్రామిక ప్రాంతంలోని మురికివాడలలో నివసిస్తున్న ప్రజలకు ఆమె నిర్వహించారు. పీర్ లీడర్లను ,ఇతర అధ్యాపకులను సహాయంగా తీసుకున్నారు. ఈమె చేపట్టిన ఈ కార్యక్రమానికిమంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆమెనుజాతీయ సేవా పథకం ఉన్నతాధికారులు రాము చంద్రరావు , ఎస్. హరనాథ్ , డి.పి.వో. భాగ్యలక్ష్మితదితరులు అభినందించారు.

**14.** Door to door Health awareness Campaign conducted by NSS Units of St. Ann's College on the eve of World Health Day on 7th April 2022.



ఆరోగ్యంపై సెయింట్ ఆన్స్ వాలంటీర్ల అవగాహన:

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం మల్కాపురం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం మరియు రిస్క్ కమ్యూనికేషన్ & కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్యంపై వాలంటీర్లు ఇందిరా కాలనీ లో ఇంటింటా ప్రచారం చేశారు. పౌష్టికాహారం. కోవిడ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు. నీరు కలుషితం కావడం వల్ల వచ్చే డయేరియా. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలైన అంశాలపై ప్రచారం చేశారు. స్థానిక మహిళలు ఈ ప్రచారం పట్ల ఆసక్తిని కనబరిచారు. ప్రచారానికి ముందు సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి వాలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అభినందించారు,

**15.** NSS volunteers of this college gave awareness to local people on COVID Appropriate Behaviour, Adolescent issues on 2nd to 4th march 2022.



బాల్య వివాహాలు అన్ని అనర్థాలకు మూలం...

వై అనసూయాదేవి

బాల్య వివాహాలు అన్ని అనర్థాలకు మూలమని సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయాదేవి అన్నారు. స్థానిక పారిశ్రామిక ప్రాంతంలోని బాపూజీ కాలనీలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం లో ఆమె మాట్లాడుతూ- బాల్య వివాహాల వల్ల బాలల చదువు మధ్యలోనే ఆగిపోతోందని, వారి కెరియర్ దెబ్బతింటోందని, అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, చిన్న వయసులోనే కుటుంబ బరువు బాధ్యతలు మోయవలసి వస్తోందని, పుట్టబోయే బిడ్డలు అనారోగ్యంతో పుడుతున్నారని, వీటన్నిటికంటే ముఖ్యంగా ఆయు ప్రమాణం తగ్గుతోందని ఆమె అన్నారు. బాల్య వివాహాలు అన్ని అనర్థాలకు మూలమని అన్నారు. అందుకే తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, బాల్య వివాహాలు చెయ్యకూడదని అన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాల్యవివాహాలను ఆపవలసిన ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పీర్ లీడర్లతో పాటు స్థానిక మహిళలు కూడా పాల్గొన్నారు. ఈ ప్రచారానికి పెద్ద ఎత్తున స్పందన లభించింది. ఈ ప్రచారం లో పాల్గొన్న వారిని జాతీయ సేవా పథకం యూనివర్సిటీ సమన్వయకర్త డాక్టర్. ఎస్. హరినాథ్ మరియు జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అభినందించారు.

**16.** Two- day Awareness programme on " Over Population: Challenges and solutions " conducted by NSS Units of St. Ann's College on the eve of World Population Day, 12th July 2022.



అధిక జనాభా అనర్థదాయకం:

జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి...

అధిక జనాభా అనర్థదాయకమని. దేశ అభివృద్ధికి అది అడ్డంకిగా తయారవుతోందని. జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై అనసూయా దేవి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన "ప్రపంచ జనాభా - వివిధ సవాళ్లు-పరిష్కారాలు" అనే సదస్సు ముగింపు సమావేశంలో అధిక జనాభా వల్ల ఆహార కొరత. నివాస సమస్య, నిరుద్యోగం. పేదరికం. ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని. అందుకే అధిక జనాభాను తక్షణం అరికట్టాలని అన్నారు. ప్రజలలోని మూఢనమ్మకాలు, లైంగిక వివక్షత. పేదరికం. బాల్యవివాహాలు జనాభా పెరగడానికి ముఖ్య కారణం అని అన్నారు.వీటిపై సామాజిక కార్యకర్తలు దృష్టి పెట్టాలని అన్నారు. సదస్సుకి అధ్యక్షులు వహించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... కుటుంబ సంక్షేమ పథకాలను. పద్ధతులను జాతీయ సేవా పథకం వాలంటీర్లు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కుటుంబ నియంత్రణను పాటించడం అంటే దేశభక్తిని ప్రకటించడమే అని అన్నారు. ఉన్నత విద్యను స్త్రీలకు అందుబాటులోకి తేవడం ద్వారా మహిళా సాధికారత ద్వారా జనాభాను శక్తివంతంగా అదుపు చేయగలమని అన్నారు. సదస్సులో వాలంటీర్లు జనాభా సమస్యపై జనాభాను మానవ వనరులుగా మార్చడంపై, జనాభాలో స్త్రీల శాతం తగ్గడంపై ప్రసంగించారు. ఇవి అందరిని ఆలోచింపచేసే చేశాయి. ప్రపంచంలో ఉన్న ఎనిమిది వందల కోట్ల ప్రజలకు అవకాశాలు హక్కులు అందుబాటులోకి రావాలని విద్యార్థులు చెప్పడం ప్రశంసనీయం. సదస్సును సీనియర్ వాలంటీర్లు సోనాలిసాహు. సాయి కీర్తన. వనజ. గాయత్రి లు సమన్వయ పరిచారు.